# మృతి చెందినవైసీపీ కార్యకర్త అబ్దుల్ ఖాదర్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది





**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 9**

కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త షేక్ అబ్దుల్ ఖాదర్ మృతి పట్ల మండల వైసీపీ నాయకులు సంతాపం వ్యక్తం చేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త షేక్ అబ్దుల్ ఖాదర్ బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. అబ్దుల్ ఖాదర్ మృతదేహానికి గురువారం భార్యాబిడ్డలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల కన్నీటి వీడ్కోలు తో అంత్యక్రియ నిర్వహించారు. ఆ సందర్భంగా గురువారం కొమరోలు మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి, జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, జిల్లా వైసీపీ ప్రచార కమిటీ సమన్వయకర్త చెదుళ్ళ వెంకట రమణారెడ్డి, కొమరోలు మండల వైసీపీ కన్వీనర్ మేరిగ రవికుమార్, గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఎంప్లాయిస్ పెన్షనర్స్ విభాగం అధ్యక్షులు బంగారు విశ్వరూపం, జిల్లా వైసిపి బీసీ విభాగం సమన్వయకర్త సారే జనార్ధన్ నాయుడు, అల్లినగరం సర్పంచ్ బంగారు రత్నాలు, అల్లినగరం వైసిపి నాయకులు బంగారు వెంకటేశ్వర్లు, గోల్కొండ బ్రదర్స్ చాంద్ బాషా,అబ్దుల్ సుభాన్, సత్తార్, మజీద్, నాయబ్ రసూల్, రహమతుల్లా, గఫూర్ , అలీ, మెకానిక్ రసూల్, జిలాని ,రసూల్ అప్సర్ భాష ,మృతుడు అబ్దుల్ ఖాదర్ సోదరుడు మహబూబ్ భాష, ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన భాస్కర్ తదితర నేతలు కార్యకర్తలు అంత్యక్రియలకు కార్యక్రమానికి హాజరయ్యారు. ఆ సందర్భంగా నేతలు అబ్దుల్ ఖాదర్ మృదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అల్లినగరం గ్రామంలో వైసీపీ ఒక చురుకైన కార్యకర్తను కోల్పోయిందని నేతలు ఆవేదన వ్యక్తం చేస్తూ, అబ్దుల్ ఖాదర్ కుటుంబానికి వైసీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వైసిపి అభివృద్ధికి అబ్దుల్ ఖాదర్ చేసిన సేవలను జ్ఞాపకం చేసుకుని నివాళు లర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వందలాదిమంది అబ్దుల్ ఖాదర్ బంధుమిత్రులు, అల్లినగరం గ్రామానికి చెందిన కులమతాలకు అతీతంగా పాల్గొన్న ప్రజల కన్నీటి వీడ్కోలుతో అబ్దుల్ ఖాదర్ మృతదేహానికి సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. అబ్దుల్ ఖాదర్ జనాజాను మోసేందుకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పోటీపడ్డారు. భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న అబ్దుల్ ఖాదర్ భార్యను, కుమారుడు, కూతురు, కోడలు, మనుమళ్ళను ఓదార్చడం కష్టసాధ్యమైంది. ఐదు మంది అన్నదమ్ములలో ఇప్పటికే ముగ్గురు మృతి చెంది ఉండగా, చివరివాడైన అబ్దుల్ ఖాదర్ కూడా మృతి చెందడంతో నాలుగవ సోదరుడైన షేక్ మహబూబ్ బాషా తీవ్ర ఆవేదనకు గురయ్యాడు.

# టిఆర్ఆర్ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్‌గా శిరీష



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 9**

తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్(ఎఫ్ ఎ సి) గా కుమారి దాసరి శిరీష గురువారం బాధ్యతలు స్వీకరించారు. కళాశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు. కళాశాలలో పనిచేయుచున్న గత ప్రిన్సిపల్ ఇంటర్మీడియట్ బోర్డునకు వెళ్లడం వలన ఖాళీ ఏర్పడగా ఆస్థానములో కళాశాల సీనియర్ ఆధ్యాపకురాలు దాసరి శిరీష ని గుంటూరు ఆర్జేడి ఆదేశాల మేరకు ఇంగ్లీష్ అధ్యాపకురాలు అయిన శిరీష బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శిరీష మాట్లాడుతూ కళాశాలను అభివృద్ధి పదంలో నడిపించడంలో మీ అందరి సహాయ సహకారాలతోటి మన జిల్లాలో ఉన్నత స్థానంలో నిలపటానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ సంవత్సరము అడ్మిషన్లు గత సంవత్సరము కంటే ఎక్కువ చేయటానికి నా వంతు కృషి చేస్తాను అని అన్నారు. ఈ కాలేజీ నా సొంత ఊరిలో సొంత కాలేజీకి ప్రిన్సిపాల్ గా అవకాశం కల్పించటం చాలా ఆనందదాయకంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఓ వెంకటేశ్వరరావు, సిహెచ్ బాబురావు, బి.వి కాశీరత్నం, రాజశేఖర్, కట్టా సుబ్బారావు, హజరత్, మాధవి లక్ష్మి, మాధవరావు ,రాజు అధ్యాపక అధ్యాపకేత్ర సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వాలు వైఫల్యం




**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 9**

పండిన పంటలు కొనుగోలు చేయటం గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని రైతు సంఘం జిల్లా కన్వీనర్ ఊసావెంకటేశ్వర్లు ఆరోపించారు మండల కేంద్రంలోని సి ఎస్ పురం నారాయణస్వామి కాంప్లెక్స్ లో గురువారం మండల కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కన్వీనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యవసాయం చేయాలంటే కత్తి మీద సాములా తయారైందని విత్తనాలు ఎరువులు పురుగు మందులు ధరలు విపరీతంగా పెరిగాయని దీనివల్ల ఖర్చు పెరిగిపోయిందని తగిన ధర రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ప్రకృతి వైపరీత్యాలతో సకాలంలో వర్షాలు పడక కొన్నిచోట్ల దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు ప్రభుత్వ విధానాల ఫలితంగా రైతులు నష్టాలపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు మార్కెట్ సౌకర్యం మద్దతు ధర సౌకర్యం కల్పించకపోతే భవిష్యత్తులో వ్యవసాయం అనేది ఉండదని అన్నారు ప్రైవేటు వ్యాపారస్తులకు మార్కెట్ వదిలేసిన ప్రభుత్వాలపై రైతులు ఒత్తిడి తీసుకురావాలని అన్నారు అందుకు రైతు సంఘం అండగా నిలుస్తుందన్నారు ఉపాధిహామీ పనులకు రైతులకు కూడా వెళ్తున్నారని ఐరిష్ పెట్టడం వల్ల అవి పడక పని చేసినా కూడా కూలి పొందలేకపోతున్నామని రైతులు వాపోయారని అన్నారు ఈ కార్యక్రమంలో అంకెపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షుడు మోహన్ వెంకటసుబ్బయ్య నాగయ్య తిరుపతిరెడ్డి లక్ష్మయ్య భాస్కర్ రెడ్డి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముత్తుముల క్రిష్ణ కిశోర్ జన్మదిన వేడుకలు





**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 9**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు నియోజకవర్గశీ నలు మూలల నుండి అధికారులు , నాయకులు , కార్యకర్తలు , అభిమానులు , మహిళలు వచ్చి భారీ కేక్ కట్ చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మండల దేవాలయాల్లో పుట్టిన రోజు సందర్భంగా క్రిష్ణ కిశోర్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించినారు. నాయకులు, కార్యకర్తలు ఒకరినొకరు కేక్ , సీట్లు, పంచి పెట్టారు, ఈ సందర్భంగా పేద విద్యార్థుల కోసం పుస్తకాలు, పెన్నులు బహుకరించారు. ప్రముఖులు అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఇలాశీటి వేడుకలో మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం పండుగ వాతావరణం నెలకొంది.

# భార్యను రోకలి బండతో బాది హత్య చేసిన భర్త

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 9**



గిద్దలూరు పట్టణం ఎబియం పాలెంలో దారుణం సంఘటన గురువారం చోటుచేసుకుంది. భార్య దాసరి ప్రేమకుమారి (36) ని రోకలి బండ తో భర్త రోకలి బండతో తల పై బాది హత్యచేసిన సంఘటన చోటు చేసుకుంది. ఈసంఘుట న గురువారం ఉదయాన్నే జరిగింది. వివరాల్లోకి వెళితే భర్త దాసరి గంగయ్య భార్య ప్రేమకుమారి పై అనుమానంతో భర్త గంగయ్య రోకలి బండతో ఒక్కసారిగా తలపై మోదాడు దాంతో భార్య ప్రేమకుమారి తలకు బలమైన గాయం తగిలి ఒక్కసారిగా కుప్పకూలిపోయి మృతి చెందింది. గిద్దలూరు పట్టణంలోని ఏబీఎం పాలెం లో నివాసముంటున్న దాసరి గంగరాజు బెల్దారి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించూకుంటున్నాడు. గురువారం ఉదయం 8 గంటల సమయములో తన ఇంట్లో వంట రూములో భార్య దాసరి ప్రేమ కుమారితో గొడవపడి అనుమానంతో రోకలి బండ తీసుకొని తలపై కొట్టగా తల పగిలి అక్కడికక్కడే చనిపోయినది. దీంత ఏబీఎం పాలెం లో విషాద ఛాయలు అలుముకున్నాను సంఘటన స్థలానికి సీఐ సురేష చేరుకుని ముద్దాయిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# ఉపాధి సామాజిక తనిఖీ ప్రజా వేదిక




**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 9**

మండల కేంద్రంలోని సి ఎస్ పురం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మండలంలోని 23 గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై గురువారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు ప్రజావేదిక కార్యక్రమంనకు జిల్లా ఇన్చార్జి పిడి జి.కె. నిర్మల దేవి, జిల్లా విజిలెన్స్ అధికారి ఎ. అశ్విని కుమార్ సమక్షంలో సిఆర్పిలు 23 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులను చదివి వినిపించారు మండలంలో 2025- 26 ఆర్థిక సంవత్సరమునకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీల ద్వారా 457 పనులకు గాను రూ.6,10,91,751/- లు మెటీరియల్ ద్వారా రూ. 25,22,304/- లు అలాగే పంచాయతీ రాజ్ ద్వారా 44 పనులకు గాను కూలీల ద్వారా రూ. 3,626 /- లు, మెటీరియల్ ద్వారా రూ. 4,23,23,567/- లు మొత్తము 10 కోట్ల 59 లక్షల 41 వేల 246 రూపాయల ఖర్చుతో వివిధ రకాల పనులు చేసినట్లు ఈ సందర్భంగా పలు పంచాయతీలల్లో దరఖాస్తుదారులకు రసీదులు ఇవ్వకపోవడం, పని ప్రదేశంలో సమాచార బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, మస్టర్లలో సంతకాలు వేలిముద్రలు లేకుండా పేమెంట్ చేశారని, కొలతలలో తేడాలు వచ్చినట్లు సీఆర్పీలు చదివి వినిపించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి, ఎస్ఆర్పి ఎం బుజ్జి, ఏపీవో సుబ్బారావు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసి, ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడ కార్యక్రమంతో చిన్నారుల భవిష్యత్తుకు బాటలు వేయండి

**జిల్లా కలెక్టర్ విజయ సునీత**





**మార్కాపురం పెన్ పవర్ ఏప్రిల్ 9**

పోషణ పక్వాడ కార్యక్రమం ద్వారా చిన్నారుల భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత అన్నారు. స్థానిక కలెక్టరేట్ లో గురువారం పోషణ్ పక్వాడ ఉత్సవాల కార్యక్రమాన్ని ఐసీడీఎస్ ఇన్చార్జి పీ డి పద్మావతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ 15 రోజుల( ఏప్రిల్ 9 నుంచి 23వ తేదీ వరకు ) ఉత్సవాల కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలతో పోషణ ర్యాలీలు నిర్వహించి, ప్లకార్డులు, ఆకర్షణీయ నినాదాల ద్వారా ఆరోగ్య సందేశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. 0నుంచి 6 సంవత్సరాల చిన్నారులకు జంక్ ఫుడ్, ప్యాకేజ్డ్ ఆహార పదార్థాల ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించేందుకు వంటల పోటీలు సైతం నిర్వహించాలని సూచించారు. పోషణ ప్రాముఖ్యతపై తాతలు, అమ్మమ్మలు కథలు చెప్పడం ద్వారా సమాజ స్థాయిలో పరస్పర అభ్యాసం అనుభవాలు పంచుకోవచ్చన్నారు. దీని ద్వారా చిన్నారుల్లో మానసిక పరిపక్వత వస్తుందని అన్నారు.

# అర్జాపురంలో వైకాపా యువ కెరటాల సందడి: భైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి గొంది సిద్దు ఘనస్వాగతం!



**అనకాపల్లి, పెన్ పవర్ ఏప్రిల్ 9**

అనకాపల్లి జిల్లా రావికమతం మండలం అర్జాపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి పండగ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ భైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. గ్రామానికి చేరుకున్న సిద్ధార్థ రెడ్డికి వైకాపా అనకాపల్లి జిల్లా యూత్ సెక్రెటరీ గొంది సిద్దు ఆధ్వర్యంలో యువత మరియు పార్టీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గొంది సిద్దు స్వయంగా పూలగుచ్చంతో సిద్ధార్థ రెడ్డిని ఆహ్వానించగా, కార్యకర్తల నినాదాలతో అర్జాపురం హోరెత్తింది. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం, పార్టీ బలోపేతం మరియు యువత పాత్రపై నేతలిద్దరూ చర్చించారు. ఈ సందర్భంగా భైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా యువతను రాజకీయాల్లో క్రియాశీలకం చేయడమే పార్టీ లక్ష్యమని, గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అనకాపల్లి జిల్లాలో యువతను ఏకం చేయడంలో గొంది సిద్దు చేస్తున్న కృషిని సిద్ధార్థ రెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ విధివిధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రతి యువ కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు.గొంది సిద్దు మాట్లాడుతూ, భైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వంటి డైనమిక్ నాయకుడి స్ఫూర్తితో జిల్లాలో యువసేనను మరింత పటిష్టం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో వైకాపా శ్రేణులు, స్థానిక నాయకులు మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి తరలివచ్చిన యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ కనెక్షన్ల కొరకు 578 దరఖాస్తులు

## మార్కాపురం విద్యుత్ శాఖ ఆపరేషన్ ఈ ఈ నాగేశ్వరరావు వెల్లడి.



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 9**

పీఎం సూర్య ఘర్ కనెక్షన్ల కొరకు కొమరోలు మండలంలోని ఎస్సీ ఎస్టీ లబ్ధిదారుల నుంచి 578 దరఖాస్తులు అందాయని, వాటిని ఆన్లైన్ చేశామని మార్కాపురం విద్యుత్ శాఖ ఆపరేషన్ ఈ ఈ నాగేశ్వరరావు తెలిపారు. కొమరోలు మండలంలో విద్యుత్ చౌర్యాన్ని గుర్తించి అరికట్టేందుకు ఒంగోలు డిపిఇ ఈ ఈ టి హైమావతి ఆధ్వర్యంలో మార్కాపురం డివిజన్లోని వివిధ మండలాలకు చెందిన 120 మంది విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది కొమరోలు మండలానికి తరలివచ్చారు. ఆ సందర్భంగా వారు కొమరోలు పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో తనిఖీలు నిర్వహించారు. కొమరోలు విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలో మార్కాపురంవిద్యుత్ శాఖ ఈఈ పి నాగేశ్వరరావు పాత్రికేయులతో మాట్లాడుతూ, పిఎం సూర్య ఘర్ పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ లబ్ధిదారుల గృహాలకు 200 యూనిట్లకు లోబడి ఉచితంగా కనెక్షన్లు ఇవ్వనున్నట్లుగా ఆయన తెలిపారు. మిగిలిన లబ్ధిదారులకు కిలోవాటుకు కనిష్టంగా 30,000 రూపాయలు గరిష్టంగా 78,000 రూపాయల సబ్సిడీతో బ్యాంకు రుణాలు మంజూరు చేస్తారని ఆయన తెలిపారు. అందువల్ల విద్యుత్ వినియోగదారులు పీఎం సూర్య ఘర్ కనెక్షన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటివరకు కొమరోలు మండలంలోని ఎస్సీ ఎస్టీల నుంచి 578 దరఖాస్తులు అందాయని, వాటిని ఆన్లైన్ చేశామని ఆయన తెలిపారు. గ్రామాలకు ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న గృహాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు ఇవ్వనున్నట్లుగా ఆయన తెలిపారు. ఆ సందర్భంగా స్తంభాలను ఉచితంగా వేయటం తో పాటు, ఉచితంగా లైన్ లాగటం ,మీటర్ బిగించడం తోపాటు అవసరమైతే ఉచితంగాట్రాన్స్ఫార్మర్ కూడా ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులు కేవలం మీటర్ కొరకు నామమాత్రపు ఫీజు చెల్లించవలసి ఉంటుందని ఆయన వివరించారు. కావున లబ్ధిదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కొమరోలు పట్టణంలో లో వోల్టేజి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, అయితే అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయుటకు అవసరమైన స్థలాలు లభించడం లేదని ,తమ విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది స్థలాలను గుర్తించినప్పటికీ పరిసర ప్రాంతాల ప్రజలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ అడ్డుకుంటున్నారని దీనితో అదనపు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడంలో ఇబ్బందులు ఏర్పడుతున్నట్లుగా ఆయన చెప్పారు. కొమరోలు లోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఆక్రమణలు పెరిగిపోవడంతో ప్రధాన రోడ్డులో అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయుటకు, కొత్త లైన్లు ఏర్పాటు చేయుటకు ఇబ్బందులు తలెతున్నాయని ఆయన వివరించారు. కావున ప్రజలు, సంబంధిత శాఖల అధికారులు సహకరించి నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయుటకు స్థలాలను కేటాయించాలని ఆయన కోరారు. శిథిలావస్థలో ఉన్న కొమరోలు లోని విద్యుత్ శాఖ కార్యాలయానికి నూతన కార్యాలయం ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు పంపించామని అందుకు అవసరమైన అంచనాల రూపకల్పన కూడా పూర్తి అయిందని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. విధులు నిర్వహిస్తున్నషిఫ్ట్ ఆపరేటర్ల కొరకు సరైన మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేయగా, త్వరలో మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించి వారికి సౌకర్యం కల్పిస్తామని ఆయన చెప్పారు. ఆ కార్యక్రమంలో ఒంగోలు డిపిఇ ఈఈ టి. హైమావతి, గిద్దలూరు విద్యుత్ శాఖ డిప్యూటీ ఈఈ శేషగిరిరావు, కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# దేవుని వాక్యానికి విధేయత.. అపారమైన దీవెనలకు మార్గము

## మండల పాస్టర్ల సంఘం అధ్యక్షుడు డిపి యేసయ్య

**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఏప్రిల్ 9**

భక్తి, విధేయత, విశ్వాసము మనిషి జీవితాన్ని మార్చగల శక్తివంతమైన విలువలు. దేవుని మాటలు విని, ఆయన ఆజ్ఞలను అనుసరించి నడిస్తే భూమి మీద ఉన్న సమస్త జనుల కంటే ఎక్కువగా దీవించబడతావని పెద్ద దోర్నాల మండల పాస్టర్ల సంఘం అధ్యక్షుడు డి పి. యేసయ్య అన్నారు. మండలంలోని జమ్మి దోర్నాల చర్చిలో గురువారం పాస్టర్ల సంఘం కోశాధికారి పాస్టర్ చాట్ల. శ్యామ్ అధ్యక్షతన పాస్టర్ వై. ప్రకాశం సహకారంతో పాస్టర్ల సదస్సు జరిగింది. ఈ సదస్సులో మండల అధ్యక్షుడు డిపి యేసయ్య మాట్లాడుతూ దేవుని ఆజ్ఞలు పాటించటం ద్వారా మనిషి జీవితం సుఖ సంతోషాలతో నిండిపోతుంది. కష్ట కాలాలలో దేవుడు తోడుగా నిలుస్తాడు. దేవుని మాటలు గౌరవించడం, న్యాయంగా జీవించడం, ప్రేమతో ప్రవర్తించడం వంటి విలువలు మనిషిని ఉన్నత స్థితికి తీసుకెళ్తాయని ప్రబోధించారు. పాస్టర్ బొప్పూరి ప్రభుదాస్ మాట్లాడుతూ దేవుని వాక్యాన్ని కేవలం వినడమే కాకుండా





ఆచరించటం ద్వారా నిజమైన పొందవచ్చని, కుటుంబంలో శాంతి, ఆరోగ్యము, ఐశ్వర్యం వంటి అనేక ఆశీర్వాదాలు లభిస్తాయని ఆశీర్వచనం చేశారు. పాస్టర్ డి యోబు మాట్లాడుతూ దేవుని వాక్యానికి విధేయత చూపిన వారు మాత్రమే నిజమైన దీవెనలు అనుభవిస్తారని తెలిపారు. దైవ సేవకులు ఆయన సంకల్పం చొప్పున ఏర్పడ్డ వారు కనుక సర్వ సృష్టికి సువార్తను ప్రకటించాలని బోధించారు. ఈ సదస్సులో పాస్టర్ల సంఘ సభ్యులు జి బాబురావు, శాంతి వర్ధన్, తంగిరాల సురేష్, పి చంద్ర, సాత్విక్, గౌతమ్ ఎల్లయ్య, సింగా ఆవులయ్య, సింగా యేసు, వినోద్, ఆనంద్, పూర్ణకంటి వెంకటయ్య, సన్నపోగు పోలయ్య, పిచ్చయ్య, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

# కొమరోలు మండలంలో విద్యుత్ విజిలెన్స్ దాడులు

**24 కేసులు నమోదు**

**4, 98,000 జరిమానా విధింపు.**



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 9**

కొమరోలు మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం విద్యుత్ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఒంగోలు డి పి ఈ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి హైమావతి ఆధ్వర్యంలో మార్కాపూర్ డివిజన్లోని 120 మంది విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది 40 గ్రూపులుగా ఏర్పడి మండలంలో దాడులు నిర్వహించారు. ఆ సందర్భంగా బైపాస్ ద్వారా విద్యుత్ వినియోగిస్తున్న 6 మందిని గుర్తించి వారికి 80,000 రూపాయలు జరిమానా విధించినట్లుగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హైమావతి తెలిపారు. మీటర్ లేకుండా నేరుగా విద్యుత్ చౌర్యం చేస్తున్న 26 మందిని గుర్తించి వారికి 44,500 జరిమానా విధించామని ఆమె తెలిపారు. ఒక కేటగిరి నుంచి మరో కేటగిరి మార్పుతో విద్యుత్ చౌర్యం చేస్తున్న రెండు కేసులకు 7,000 రూపాయలు, అదనపు లోడు వినియోగించుకుంటున్న 87 మందికి 2,66,800 రూపాయలను జరిమానా విధించామని ఆమె పేర్కొన్నారు. మండలంలో మొత్తము 24 కేసులు నమోదు చేసి వాటిపై నాలుగు లక్షల 98 వేల రూపాయల జరిమానా విధించినట్లుగా హైమావతి తెలిపారు .ఆ కార్యక్రమంలో మార్కాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి నాగేశ్వరరావు, ఏడి వెంకటేశ్వర్లు, గిద్దలూరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు ,కంభం డిప్యూటీ ఇంజనీర్ కే శ్రీనివాసులు, మార్కాపురం డిప్యూటీ ఇంజనీర్ ఎస్ సీమా నాయక్ ,కొమరోలు విద్యుత్ శాఖ ఏఈఎం శ్రీనివాసులు, కొమరోలు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సంతమాగులూరులో ఘనంగా 8వ పోషణ్ పక్వాడ ప్రారంభం





**అద్దంకి ఆర్సి(పెన్ పవర్), ఏప్రిల్ 9**

రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ స్పెషల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సంతమాగులూరులో 8వ 'పోషణ్ పక్వాడ' కార్యక్రమాన్ని గురువారం ఘనంగా ప్రారంభించినట్లు సీడీపీవో డి.సుధా తెలిపారు. మహిళలు, పిల్లల్లో పోషణ స్థాయిలను మెరుగుపరిచేందుకు 2018 మార్చిలో ప్రధాని నరేంద్ర మోదీ జాతీయస్థాయిలో 'పోషణ్ అభియాన్'కు శ్రీకారం చుట్టారని ఆమె గుర్తుచేశారు. అన్ని శాఖల సమన్వయంతో ఆరోగ్య, పోషణపరమైన అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వివరించారు. ?నెలలో 9వ తేదీ గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించే రోజు కావడంతో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసామని తెలిపారు. సుమారు 25 మంది గర్భిణులు హాజరైన ఈ శిబిరంలో.. గర్భస్థ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తినాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. అలాగే తల్లులు సానుకూల ఆలోచనలు పెంపొందించుకోవడం వల్ల పుట్టబోయే శిశువు ఎంతో ఆరోగ్యంగా జన్మిస్తారనే పలు అంశాలపై సీడీపీవో సుధా అవగాహన కల్పించారు. సంతమాగులూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాహితీ మాట్లాడుతూ.. గర్భిణులు మంచి పోషణతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. స్థానికంగా దొరికే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తహీనతను నివారించవచ్చని సూచించారు. మంచి ఆరోగ్యం కోసం అధికంగా ఖర్చు చేయాల్సిన అవసరం లేదని, పోషకాలున్న స్థానిక ఆహారం మరియు తగినంత నీరు తీసుకోవడం గర్భిణులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ?ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్యోత్స్న, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు సుష్మారాణి, ప్రమీల, సలోమి, విజయనిర్మల, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 9**

గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి కి బిజెపి నాయకులు అప్పిశెట్టి ఉదయశంకర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా గిద్దలూరు పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ తన అనుచరులు, పార్టీ నాయకులతో కలిసి కృష్ణ కిషోర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, నున్నా వీర చక్రం, దప్పిలి వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీగా దుగ్గిరెడ్డి జయరెడ్డి

**అభినందనలు తెలిపిన వైసిపి నాయకులు**



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 9**

మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి రాష్ట్ర వైసిపి రైతు విభాగం జాయింట్ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా మండలంలోని పలువురు వైసిపి నాయకులు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా దుగ్గిరెడ్డి జయరెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలపై గళం విప్పి మాట్లాడేందుకు, రైతు సంక్షేమం కోసం వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన పథకాలను ప్రజలకు తెలియజేస్తూ, రైతుల హక్కుల కోసం పోరాడి సమస్యలను పరిష్కరించుటకు తనవంతు కృషి చేస్తానని అన్నారు పార్టీ అధిష్టానం ఆదేశించిన కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకొనివెళ్ళి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, నాకు అవకాశం కల్పించిన వైసిపి అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా వైసిపి అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్, మండల వైసిపి అధ్యక్షులు పాలుగుళ్ల మల్లికార్జున రెడ్డి మరియు పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు జయరెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల వైసీపీ నాయకులు కార్యకర్తలు జయరెడ్డి కి అభినందనలు తెలిపారు.

# నూరు శాతం నమోదు లక్ష్యంగా ఎన్రోల్ మెంట్ డ్రైవ్ -ఎంఈఓ రాజాల కొండారెడ్డి





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 9**

బడి ఈడు పిల్లలందరూ పాఠశాలల్లో నమోదయ్యేలా చూడడమే లక్ష్యంగా ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ చేపట్టినట్లు మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి అన్నారు గురువారం చింతపూడి, నాగులవరం, ఆర్కే పల్లి, అగ్రహారం పాఠశాలలను గ్రామ సచివాలయాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులందరి చేత వారి మొబైల్ లో లీప్ యాప్ ను డౌన్లోడ్ చేసుకునేలా గ్రామ సచివాలయ సిబ్బంది చూడాలన్నారు వారి పిల్లల విద్యాపరమైన ఆరోగ్యపరమైన అంశాలను పాఠశాలల్లో బోధన మధ్యాహ్న భోజన నాణ్యత వంటివి లీప్ యాప్ ద్వారా పరిశీలించుకోవచ్చని అన్నారు గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం 75 రోజులపాటు అమలు చేసిన తర్వాత విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలలో మంచి పురోగతి వచ్చిందన్నారు ఈ నెలలో పాఠశాలలు ముగిసేదాకా అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు వారి ఆవాస ప్రాంతాల ఏరియాలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించి విద్యార్థులను పాఠశాలలో చేర్చుకోవాలని సూచించారు మధ్యాహ్న భోజన పథకం అమలులో జాగ్రత్తలు పాటించి నాణ్యమైన భోజనాన్ని పిల్లలకు అందించాలన్నారు కరువు పీడిత మండలంలోని విద్యార్థుల కోసం వేసవి సెలవుల్లో డ్రైరేషన్ అందిస్తున్నామని, బియ్యము కోడిగుడ్లు చిక్కిలు విద్యార్థులకు ఇంటికి అంది స్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రధాన ఉపాధ్యాయులు బి డేవిడ్, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రియుడి హత్యకు ప్రియురాలి కుట్ర

**నేరానికి పాల్పడిన ముగ్గురు అరెస్ట్**



**మధురవాడ, పెన్ పవర్ ఏప్రిల్ 9**

మధురవాడలో ఆత్మహత్యగా భావించిన ఓ వ్యక్తి మృతి కేసులో సంచలన నిజాలను పీఎంపాలెం పోలీసులు వెలికితీశారు. వివాహేతర సంబంధం నేపథ్యంగా జరిగిన ఈ పక్కా ప్రణాళిక హత్య కేసును ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. మృతుడు అప్పుఘర్ ప్రాంతానికి చెందిన క్యాటరింగ్ వంట మాస్టర్ ఉమాశంకరరావు (51). మధురవాడ శివశక్తి నగర్‌కు చెందిన రాజాన రాజేశ్వరితో ఆయనకు గత 13 సంవత్సరాలుగా వివాహేతర సంబంధం కొనసాగుతోంది. ఇటీవల రాజేశ్వరి తేజ అనే మరో వ్యక్తితో సన్నిహితంగా ఉండటం వల్ల వీరిద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ నెల 1వ తేదీన ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఉమాశంకరరావును తన ఇంటికి పిలిపించిన రాజేశ్వరి, తన సోదరుడు వాసు మరియు ప్రియుడు తేజతో కలిసి అతడిని హతమార్చింది. అనంతరం ఈ ఘటనను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ఉరివేసుకున్నట్లు నాటకం ఆడి ఆసుపత్రికి తరలించారు.అయితే మృతుడి భార్య తన భర్త మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు మలుపుతిరిగింది. పీఎంపాలెం సీఐ జి. బాలకృష్ణ ఆధ్వర్యంలో సాంకేతిక ఆధారాలతో విచారణ జరపగా, నిందితులు నేరాన్ని ఒప్పుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితులు రాజాన రాజేశ్వరి, వాసు, తేజలను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# గురుకుల పాఠశాలకు ఎంపికైన స్పందన

**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 9**

మండలంలోని కొత్త సింగరభట్ల పాలెం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పెరికే స్పందన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో ఉత్తీర్ణత పొంది సింగరాయకొండ గురుకుల పాఠశాల లో ఐదవ తరగతి ప్రవేశం సాధించిన సందర్భంగా తోటి విద్యార్థులు గ్రామస్తులు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



# రాజధాని కట్టి చూపండి -మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి

**మార్కాపురం పెన్ పవర్ ఏప్రిల్ 9**

రాజధాని కట్టేస్తున్న ప్రపంచం అదిరేలా చేసేస్తున్నామని గత 2014 నుంచి గొప్పలు చెప్పుకొంటూ వస్తున్న చంద్రబాబు సర్కార్ ఇప్పటికీ ఏపీ క్యాపిటల్ అమరాతి పేరుతో సంబరాలు చేసుకొంటూ ప్రజలను ప్రతి రోజూ మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని వైసీపీ మార్కాపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి విమర్శించారు. ఏపీ రాజధానిగా అమరావతి ప్రకటించేలా కేంద్రం నుంచి నాడే ఎందుకు అనుమతి తీసుకురాలేదని ప్రశ్నించారు. నాడు కూడా మీరు మద్దతు ఇచ్చిన బీజేపీ సర్కారే కేంద్రంలో ఉంది కదా అని ఆయన ప్రశ్నించారు. ఇన్నాళ్లకు కేంద్రం రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ బిల్లు ఆమోదిస్తే ఇన్నాళ్లుగా



కేంద్రంలోని బీజేపీ సర్కార్ చేసిన అన్యాయాన్ని విస్మరించి మోడీ సర్కార్ కు జై కొడుతూ తామేందో సాధించినట్లు చంద్రబాబు ప్రభుత్వం జబ్బులు చార్చుకొంటోందని ఆయన విమర్శలు చేశారు. రాజధాని అమరావతి విషయంలో తమ తప్పులను కప్పిపుచ్చుకొనేందుకు తమ అధినేత వైయస్ జగన్ ఏపీ రాజధానికి వ్యతిరేకం అన్నట్లుగా విష ప్రచారం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఏపీ రాష్ట్ర ప్రజలు ఎంతో ఆలోచన గల వారని, త్వరలోనే అమరావతి విషయంలో ఇన్నాళ్లపాటు చంద్రబాబు సర్కార్ చేసిన మోసాన్ని పసిగడతారని ఆయన స్పష్టంచేశారు. అప్పుడు చంద్రబాబు సర్కార్ కు నూకలు చెల్లడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

# ఎబీఎన్ ఎండి రాధాకృష్ణపై మాజీ ఎమ్మెల్యే ఫిర్యాదు

**నర్సీపట్నం, పెన్ పవర్ ఏప్రిల్ 9**

నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్‌లో మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ గురువారం ఎబీఎన్ మీడియా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాధాకృష్ణపై ఫిర్యాదు చేశారు. ఇటీవల ఆయనకు చెందిన టెలివిజన్ ఛానల్‌లో ప్రసారమైన కార్యక్రమంలో వైసీపీకి చెందిన మహిళా నాయకులపై అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా అభ్యంతరకరమని గణేష్ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు మహిళల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన 'మావిగన్' ప్రతిపాదనపై ప్రజల్లో చర్చ జరుగుతున్న సమయంలో, దానిని పక్కదారి పట్టించేందుకు రాధాకృష్ణ ఉద్దేశపూర్వకంగా డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

